## 14

# ప్రభువు రాకడను గూర్చిన వాగ్దానమును గుర్తుంచుకొనుడి (2 పేతురు 3:1–18)

యేసు పునరుత్థానము తరువాత ఓలివల కొండపై ఆయనను శిష్యులు కలిసినప్పుడు దేనికొరకు ఏమి ఎదురుచూడాలి అనే దానిపై వారు కొలదిగా మాత్రమే అవగాహనను కలిగియుండిరి. శిష్యులు ఆకాశము వైపు ఆశ్చర్యముతో తేరి చూస్తుండగా ప్రభువు పరలోకమునకు కొనిపోబడెను. లూకా యిద్దరు తెల్లని వస్త్రాలు ధరించినవారు ఆయన ప్రక్కన నిలబడియునట్టు దాఖలు చేసెను. "మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొస్తలుల కార్యములు 1:11). తెల్లని వస్త్రములు ధరించినవారు ఆ వాగ్దానము చేసినప్పటి నుండి, యేసు యొక్క రాకడ సమయము మరియు ఆయన వచ్చు విధానముల కంటే కొన్ని అంశాలు ఆసక్తికరంగా లేదా వివాదాస్పదకముగా నిలిచియున్నాయి. పౌలు థెస్సలొనీకయులకు రాసిన పత్రికలో ఉదహరించినట్లు క్రొత్త నిబంధనను రాస్తున్న కాలములో కూడ ఇది వాస్తవమే. థెస్సలొనీకయుల సంఘములో ఆయన రాకడ సమయమును గూర్చి కొన్ని ఊహలు వారిని ఆయన ప్రత్యక్షమగువరకు పనిచేయనియ్యకుండా వారి సమయాన్ని వృథాగా పోనిచ్చుటకు దారి తీసాయి (1 థెస్సలొనీకయులకు 5:1–3; 2 థెస్సలొనీకయులకు 2:1, 2; 3:6–12).

ఆయన రాకడ సమయమును గూర్చి మరియు జరుగబోవు పర్యవసానముల గూర్చిన ఊహలు, మరియు వివాదాలు నేటికి కొనసాగుచున్నాయి. గడిచిన శతాబ్దములో అనేక సంఘాలలో నానారకాలైన ప్రిమిలియనిజమ్ గూర్చి బోధించబడినది, వారి యెదుటనున్న సంక్లిష్టమైన సమయ సూచికలను బట్టి నిపుణులు రాప్చర్ గూర్చి, ఆత్మ గిద్యోను యుద్ధము, దేవాలయము పునఃనిర్మాణము వంటి విషయాలను చర్చించుచున్నారు. చివరి గడియల గూర్చి బాగా అమ్ముడుపోవుతున్న పుస్తకాలు, మరియు చిత్రాలు ప్రసంగాలు ప్రభువు రాకడపై పెరుగుతున్న ఆసక్తికి సాక్ష్యము పలుకుచున్నాయి. ఈ ఆసక్తి దాదాపు రెండు వేల సంవత్సరాల వరకు కొనసాగింది.

2 పేతురు నందు అపొస్తులుడు ఆయన పాఠకులకు క్రీస్తు రెండవ రాకను గూర్చి బోధించిరి. కొందరు ఆయన తిరిగి రావడాన్ని అనుమానించిరి. పేతురు ప్రభువు ఆకస్మికముగా, నిందించు వారిచే అత్యల్పంగా ఆశించబడినప్పుడు, అవిధేయులపై తీర్పును తెచ్చుటకు ఆయన వచ్చునని రూఢిపరుస్తూ తన రెండవ పత్రికను ముగించెను.

### అపహాసకులు బుద్ధిపూర్వకముగా మరతురు (3:1–7)

పేతురు రెండుసార్లు తన రెండవ పత్రికలో ఆయన పత్రిక చదువువారిని జ్ఞాపకం చేసుకొనులాగున పురికొల్పుటకు ఉద్దేశించాడు (1:12, 13; 3:1). సాధారణ దృష్టిలో, రెండు

పత్రికలును ప్రతి క్రైస్తవునికి జ్ఞాపకము చేసి “నిర్మలమైన మనస్సులను” రేపవలెనని (3:1), పరిశుద్ధ ప్రవక్తలచేత మరియు అపొస్తలుల ద్వారా పలుకబడిన కొన్ని ప్రత్యేక విషయాలను ఆయన పాఠకులు జ్ఞాపకం చేసుకోవాలని పేతురు కోరుకొనెను (3:2). ఎందుకనగా కొందరు సందేహములను మరియు ప్రశ్నలను లేవనెత్తిరి, వాగ్దానము చేయబడినదైన ప్రభువు యొక్క రాకడ క్రైస్తవ బోధకు మూలము అని వారు జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రభువు యొక్క శిష్యులు ప్రభువు త్వరగా వచ్చును అను ఆపేక్షతో జీవించవలెను; వారు దానిని ఆశించవలెను అధికారముతో కోరుకొనరాదు. ఒక వెయ్యి సంవత్సరములు తన రాకడను ఆలస్యము చేస్తే, వారు నిరుత్సాహపడరాదు, నేడే ప్రత్యక్షమగునని వారు జీవింపవలెను.

మత్తయి 24వ అధ్యాయములో ముగింపునుండి 25వ అధ్యాయము ప్రారంభములో మొదలయ్యే ఉపమానము మధ్యలో మనం ఒక ముఖ్యమైన మార్పును చూస్తాం. మత్తయి 24:45-51లో చెడ్డదాసుడు యజమాని రాక ఆలస్యమని ఎంచెను. అతడు త్రాగుడు మరియు విలాసమైన జీవితమును గడుపుచు ఉండగా, తన యజమానుడు తిరిగి వచ్చి వేషదారులతో కూడ వానికి పాలు నియమించెను, “అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయును నుండును” (మత్తయి 24:51). కన్యకల యొక్క ఉపమానము కొంత విరుద్ధమైనది. అయిదుగురు బుద్ధిలేని కన్యకలు వరుడు త్వరగా వచ్చునని ఆలోచన చేసిరి, కానీ వారు ఆశించిన దానికంటె ముందుగానే వచ్చెను. 1 పేతురు మరియు 2 పేతురుకు మధ్య అదే విధమైన మార్పును బట్టి నొక్కి చెప్పటం సంభవించినది. 1 పేతురు నందు ప్రభువు యొక్క తటస్థమైన ఆగమన ఆపేక్ష శ్రమను అనుభవిస్తున్న వారిని ఓదార్చుటకు 2 పేతురు నందు రాకడను గూర్చిన సందేహము సంఘమును పీడి ంచినది, ఎందుకంటే ఆలస్యముకాని ప్రభువు రాకను గూర్చిన వారి ఆశ జరుగటలో సఫలీకృతంకాలేదు.

బహుశ 2 పేతురు 2లో పేతురు వివరించిన అబద్ధ బోధకులు ఎగతాళి చేసినవారి మధ్య యుండియున్నారు, “ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను?” (3:4). లోకమును వాక్యముచే ఉనికిలోనికి తెచ్చిన దేవుడు తీర్పులోనికి పిలుచుటకును సమర్థుడు అని పేతురు వారికి జ్ఞాపకం చేసెను (3:5). ఆయన ఇంతకు క్రితమే ఒకసారి తీర్పులోనికి పిలిచియున్నాడు. పూర్వపు లోకము జలప్రళయముచే పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయింది. దేవుని యొక్క వాక్యము నోవాహు తరమును హెచ్చరించెను. వారు వినుటకు నిరాకరించిరి, తీర్పు వారి మీదికి వచ్చెను (3:6). ఏ దేవుడైతే అప్పుడున్న లోకానికి తీర్పుతీర్చారో, ఆయన ఇప్పుడున్న లోకమును అగ్ని కొరకు భద్రము చేసియుంచినాడు (3:7). ఆయన వాక్యము ఆకాశమును మరియు భూమిని “భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు నిలువచేయబడినవి” (3:7).

## ప్రభువు దీర్ఘశాంతము గలవాడు (3:8-10)

కొన్నిసార్లు లోకముపై సంఘము యొక్క ప్రభావము ఉండుటను, లేకుండుటను చూసి నేను నిరుత్సాహపడుచుంటాను. కొంతమంది మాత్రమే యేసు యొక్క సందేశానికి శ్రద్ధ చూపినట్టు కనపడతారు. చాలామంది స్త్రీ పురుషులకు వివాహాన్ని గురించిన నమ్మకం విషయము కొరకైన సమర్పణను కలిగియుండుట అర్థరాహిత్యమైనది. ప్రజల యొక్క మనస్సు మరియు ఆత్మలల కొరకైన యుద్ధములో సాతాను గెలుచుకున్నట్టు కనపడుచున్నది. మిలియన్

మంది ప్రజలు మద్యం మత్తుపానియాల నీడలో జీవించుచున్నారు. నేరాలు మరియు అవినీతి ప్రతిసంవత్సరము పెరుగుచుండగా నీలిచిత్రాలు మరియు భ్రూణహత్యలు హద్దుమీరుచున్నవి. పాపము యొక్క ఊడలు సంఘములోనికి చొచ్చుకొని పోయినవి.

భయము కలిగించే ఈ దూరపు సందేశములో 3వ అధ్యాయము యొక్క సందేశము చాలా ముఖ్యమైనది. ఈ లోకముపై సాతాను యొక్క బలము మరియు శక్తి కేవలము భ్రమ. లోకము దేవునికి చెందినది, చిట్టచివరిగా విజయము కూడా ఆయనదే. ఎవరైతే ఆయన రాకడను అపేక్షించి ఎదురుచూస్తారో వారు ఆయనతో పాటు నిత్యము రాజ్యము చేయుదురు. లోకము దానిలో ఉన్నదంతయు తీర్పుతీర్చబడును మరియు అగ్నిచే దహించివేయబడును (2 థెస్సలొనీకయులకు 1:6–10). ఆ సంఘటనతో పోలిస్తే ప్రస్తుత ప్రపంచము చిన్నదొమ్మి వలె యుద్ధానికి దారితీసినట్లుంది. ఆయన రాక ఆలస్యము చేస్తే ఏమిటి? పేతురు కాలమునకు చాలా ముందుగానే మోషే, "నీ దృష్టికి వేయి సంవత్సరములు గతించిన నిన్నటివలెనున్నవి రాత్రియందలి యొక జాముపలెనున్నవి" (కీర్తన 90:4; పోల్చు 2 పేతురు 3:8) అని అన్నాడు. మనుష్యులు దేవుని యొక్క కాలసూచికను పట్టుకొనలేరు. క్రీస్తు తిరిగివచ్చును, భూమికి తీర్పుతీర్చును అని దేవుడు చెప్పితే, ఆయన వస్తాడని మనము ఖచ్చితంగా నమ్ముతాము. ఒకవేళ తీర్పు ఆలస్యము అయితే, అది ఎందుకనగా ఆయన దీర్ఘశాంతము మరియు దయ లోకమునకు మారుమనస్సు పొందు అవకాశాన్ని కలిగిస్తుంది (3:9).

పేతురు ఆయన వ్రాసినప్పుడు పాత నిబంధన కాలపు ప్రవక్తలను జ్ఞాపకం చేయుచున్నాడు, "ప్రభువు యొక్క దినము దొంగ వచ్చినట్లు వచ్చును" (3:10). యెషయా ఈ విధముగా వ్రాసియుండెను, "అహంకారాతిశయముగల ప్రతిదానికిని ఔన్నత్యము గల ప్రతిదానికిని విమర్శించు దినమొకటి సైన్యములకధిపతియగు యెహోవా నియమించియున్నాడు" (యెషయా 2:12), మరియు "యెహోవా భూమిని గజగజ వణికింపలేచునప్పుడు ఆయన భీకర సన్నిధి నుండియు ఆయన ప్రభావ మహాత్మ్యము నుండియు మనుష్యులు కొండల గుహలలో దూరుదురు, నేలబొరియలలో దూరుదురు" (యెషయా 2:19). యెషయా 13వ అధ్యాయము ప్రభువు యొక్క దినము బబులోనుకు వ్యతిరేకముగా తీర్పు దినమువలె మాట్లాడును; యెషయా 34:8 ఏదోముకు వ్యతిరేకముగా మాట్లాడుచున్నది. యిర్మీయా 46:10 ప్రభువు దినమున ఈజిప్టు దేవుని యొక్క ఉగ్రతను ఎదుర్కొనును అని చెప్పుచున్నది. ఆమోసు 5:18 మరియు జెఫన్యా 1:7 దేవుడు ప్రభువు దినమున ఇశ్రాయేలుపై పగతీర్చుకొనును అని చెప్పెను. ప్రవక్తలకు, దేవుడు గొప్పగా తీర్పును అమలుపరచుట ద్వారా కనపరచుకొనిన ఏ దినమైనా అది ప్రభువు దినము. 1 థెస్సలొనీకయులకు 5:2 మరియు 2 పేతురు 3:10లలో సమస్త ప్రజలు క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షమగునప్పుడు (2 కొరింథీయులకు 5:10; రోమీయులకు 2:6–8) అది దేవుని యొక్క కడవరి తీర్పు దినము.

యేసు మరియు పౌలు కూడ ప్రభువు యొక్క దినము దొంగవలె వచ్చును అని చెప్పెను (మత్తయి 24:42–44; 1 థెస్సలొనీకయులకు 5:2). ప్రభువు యొక్క ఆలస్యముకాని రాకడను ఆశించుటకును మరియు ఆయన దొంగవలె వచ్చుటను (1 పేతురు 4:7; యాకోబు 5:8) ఆశించుటలో కొద్ది వ్యత్యాసము కలదు. రెండు సందర్భాలలో కూడ దేవుని ప్రజలు నిరీక్షణతో మరియు సిద్ధపాటుతో జీవించవలెను. ఆయన మరల వచ్చినప్పుడు, ఆయన గొప్ప తీర్పు అంతిమము మరియు నిరంకుశమైనది. భూమి, ఆకాశము, సముద్రము మరియు సమస్త

భూమియు దాని మీదనున్న కృత్యములు లయమైపోవును.

3:10లోని చివరి మాటలు కష్టమైనవి. NASB, "దాని కృత్యములు కాలిపోవును" అని తర్జుమా చేసింది, కానీ NIV, "దానిలోనున్నవన్ని దిగంబరిగా చేయబడును" అని చెప్పుచున్నది, రెండు తర్జుమాల వెనుక రెండు గ్రీకు పదాలు దాగియున్నవి. కొన్ని ప్రాచీన 2 పేతురు యొక్క ప్రతులు "కాల్చివేయబడు" అను అర్థమిచ్చు పదమును కలిగియున్నది. అదే సమయంలో వేరేవి "కనుగొనబడును" అను అర్థమిచ్చు పదమును కలిగియున్నవి. ఏ పదాన్ని వాస్తవంగా పేతురు వ్రాసాడు అని నిర్ధరించుట చాలా కష్టమైనవి, కానీ అతను "కనుగొనబడును" అని ఉపయోగించినట్లయితే NIV సరిగా అర్థము చేసుకొన్నది. గ్రీకు పదము కడవరి దినమున వానివాని పని కనబడును మరియు అగ్నిచే పరీక్షించబడును అను చెప్పుచున్న 1 కొరింథీయులకు 3:13లో విధానంలో ఉపయోగించ బడింది. "కనపడు" అనునది "కనుగొనబడు" బయలుపరచబడిన, దిగంబరిగా ఉంచు అను అర్థమిచ్చును. ఇతర తర్జుమాదారులు చివరి ఉపవాక్యం, అలంకార సంబంధమైన ప్రశ్నగా వివరించిరి: "భూమి దానిలోనున్న కృత్యములు కనుగొనబడునా?"

కొంతమంది ఈ వాక్యభాగమును అంత్యదినములలో భూమి నాశనమవదు కానీ కేవలం పునరుద్ధరించబడును అనే బోధకు ఆధారముగా దీనిని ఉపయోగించిరి. ఈ సందర్భము యిలాంటి వ్యాఖ్యానమును అంగీకరించదు. మనకు తెలిసిన భూమి విశ్వము ప్రభువు వచ్చినప్పుడు ఇంక ఉండవు, ఈ ప్రకటనను వేరే విధంగా అర్థం చేసుకొనలేము. "ఆ దినమున ఆకాశము మహాధ్వనితో గతించిపోవును, భూతలములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమి దాని మీదవున్న కృత్యములు కాలిపోవును."

### ఏ విధమైన మనుష్యులుగా మీరుండవలెను? (3:11-18)

అంత్యకాలమును గుర్తుచేయుట ద్వారా వారి హృదయాలలో భయమును పుట్టి ంచాలని పేతురు తలంచలేదు. కేవలం అవిశ్వాసులు మరియు అవిధేయులు మాత్రమే భయపడుటకు కారణము కలిగియుండిరి. ప్రస్తుత ప్రపంచ కృత్యాలు ముగించబడునని పేతురు మరియు అతని పత్రిక చదువరులు ఎరుగుట వలన వారు పరిశుద్ధమైన మరియు భక్తిగల జీవితమును జీవించునట్టు బలపరచబడిరి. ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి, గనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, భూతములు మహా వేండ్రముతో కరిగిపోవునట్టియు "దేవుని ఆగమనము కొరకు కనిపెట్టుచూ దానిని ఆశతో ఆపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను, ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను" అని పేతురు అడిగెను (3:11, 12). పౌలు క్రీస్తు రాకడ గురించి వ్రాసినప్పుడు, 1 థెస్సలొనీకయులకు 5:1-5లో అదే విధమైన హెచ్చరిక ఉన్నది. ఒకవేళ ఆయన ఆకస్మికంగా వస్తే క్రైస్తవులు దైవభక్తిగల జీవితములలో ప్రభువు కొరకు సిద్ధంగా ఉన్నారు. మరియు ఆయన ప్రత్యక్షత కొరకు తొందరపెట్టిరి. (అనగా దానికొరకు వారు నిరీక్షణతో ఎదురు చూచిరి.)

కొందరు "భూమితో పాటు ఆకాశము గతించిపోతే" దేవుని ప్రజలు ఎక్కడ నివసిస్తారు? అని అడుగుతారు. పేతురు ఎటువంటి వివరణను ఇవ్వదలచుకొనలేదు. సమాధానము సర్వజ్ఞానత్వములోను మరియు దేవుని యొక్క శక్తిలోను దాగియున్నది. దేవుడు ఈ భూమి ఆకాశముల కంటే వేరే రకమైన, క్రొత్త భూమి క్రొత్త ఆకాశమును అనుగ్రహించును అని

తెలుసుకొంటే చాలును. ఆ ఆకాశము మరియు భూమి యందు నీతి నివసించును. ప్రకటన 21:1-4లోని యోహాను చిత్రము వంటిది, లేదా నాటకీయమైనది కాకుంటే పేతురు యొక్క భావన స్పష్టమైనది.

పేతురు యొక్క ముగింపు సూచనలు వారి పరిశుద్ధ జీవితానికి హెచ్చరికలను తిరిగి చెప్పుచున్నవి. సమస్తము నూతనపరిచి, మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనముపై కూర్చుండినప్పుడు క్రైస్తవులు ఆయనతో కూడ జీవితమును గడుపుటకు తమ్మునుతాము సిద్ధపరచుకొనవలెను (మత్తయి 19:28). ప్రభువు తనకుతాను ఏవిధంగానైతే, "నిర్దోషమైన నిష్కళంకమైన" గొర్రెపిల్లగా యున్నాడో (1 పేతురు 1:19) అటువలె వారు కూడ ఉండాలి. క్రైస్తవులు "నిష్కళంకులుగా నిందారహితులుగా" ఉండవలెనని అర్థించెను (3:14). "అపకీర్తి పరులును మరియు కళంకులు" అయిన అబద్ధ బోధకులకు ఈ మాటలు ఉద్దేశ పూర్వకముగా వ్యత్యాసమైనవి. ఆత్రుతగా ఆయన రాకడకు ఎదురుచూస్తుండగా ఆయన ఆలస్యము ఇతరులు సువార్త వినుటకు, రక్షించబడుటకు మరియు ఎన్నిక చేసినవారిలో చేరుటకు అనుమతించును అని విశ్వాసులు గుర్తుంచుకొనవలెను.

నూతన నిబంధనలోని యితర రచనలకు ప్రేరణ మరియు అధికారానికి సాక్ష్యము 3:15లో కనిపించును. మనకు వచ్చిన 1 థెస్సలొనీకయుల పత్రికను పౌలు సుమారుగా క్రీ.శ. 51లో వ్రాసియుండవచ్చు. అనగా దాదాపు 2 పేతురు పత్రికకు 15 సంవత్సరాల ముందు వ్రాయబడింది. తరువాత, మనము అనుకొనినట్టు పేతురు పత్రిక రాసినప్పుడు రోమాలో ఉంటే, దాదాపు ఎనిమిది సంవత్సరాల ముందే ఆ పట్టణములో ఉన్న సంఘాన్ని ఆయన పత్రిక వ్రాసియుండవచ్చు. ఎప్పుడు, ఎలా, ఎవరిద్వారా పౌలు యొక్క లేఖలు సమకూర్చబడినవో తెలియదు, కానీ 2 పేతురు కంటే చాలా ముందుగానే పేతురు, ఆయన పత్రిక చదువువారు పౌలు పత్రికలతో పరిచయం ఉండి ఉండవచ్చు.

పేతురు యొక్క ప్రకటన ఏమనగా విద్యావిహీనులు, అస్థిరులు పౌలు వ్రాసిన వాటిని అపార్థము చేసుకొనుట 2 అధ్యాయములోని అబద్ధబోధకులు పౌలు పత్రికలోని మాటలను వారి అబద్ధబోధను బలపరచుకొనుటకు వాడుకున్నట్టు సూచించుచున్నది. పౌలు మరియు అతను ఒకే కారణముకై సహోదరులమని పేతురు స్పష్టంచేసెను. పౌలు "తనకు అనుగ్రహించబడిన జ్ఞానము చొప్పున" మీకు ప్రభువు దినమును గూర్చి మరియు పరిశుద్ధమైన, నీతికరమైన జీవితము యొక్క అవశ్యకతను గూర్చి వ్రాసెను (3:15, 16).

పౌలు యొక్క ఏ వాక్యభాగమును లేదా ఏ పత్రికను పేతురు 3:15, 16లో ఉదహరించాడు అని చెప్పటం కష్టము. కొలొస్సయుల, ఎఫెస్సీయుల మరియు గలతీయుల పత్రికలు చిన్న ఆసియాలోని సంఘాలకు వ్రాయబడినవి. ఆసియా సంఘాలు, ఫిలిప్పీ, థెస్సలొనీకయ, మరియు కొరంథీయులకు వ్రాసిన పత్రికలు కూడ చాలా సులువుగా తెలిసియుండవచ్చు. పైగా పౌలు తనకు వ్రాసినప్పుడు తిమోతి ఆసియాలోని ఎఫెస్సు నందు ఉండెను, మరియు తీతు సమీపంలో ఉన్న క్రేతు ద్వీపములో ఉండెను. యింకా ముఖ్యమైన విషయమేమంటే, పేతురు ఆయన పత్రిక చదువువారు కనీసం పౌలు యొక్క కొన్ని పత్రికలైనా ఎరుగుదురు మరియు "తక్కిన లేఖనాలవలే" అధికారముగలవిగా గుర్తించిరి. పౌలు తన మాటలు పరిశుద్ధాత్మచేత అనుగ్రహించబడినవి గనుక అవి అధికారముగలవని తానే దృఢపరచెను (1 కొరింథీయులకు 2:13; ఎఫెసీయులకు 3:5).

దురదృష్టకరంగా ప్రతికాలములోని క్రైస్తవులు "నీతివిరోధుల తప్పుబోధల వలన తొలగింపబడి" పోకుండా కాచుకొనవలెను (3:17). క్రైస్తవులకు ఆజ్ఞాపించబడిన సత్యము, ఆజ్ఞలు, మరియు జీవన విధానము, ఎవరైతే వాటిని జాగ్రత్తగా చదువగలరో వారికి అవి క్రొత్త నిబంధనలో వ్రాయబడియున్నవి. కానీ ఒక క్రైస్తవుడి కంటే ఎక్కువగా తమయొక్క భద్రము చేయబడిన స్థితి నుండి పౌలు మరియు క్రొత్త నిబంధనలోని యితర రచయితలు చెప్పిన "గ్రహించుటకు కష్టమైన" (3:16) సంగతులలో నిపుణులైన వారి ద్వారా తొలగింపబడిరి. కష్టమైన లేదా కొద్దిగా అర్థము చేసుకొన్న విషయములకు వారిచ్చిన వింతైన వివరణకు అనుకూలంగా ఉండుటకు స్పష్టంగా, మరియు ఒకే విధంగా అర్థముచేసుకొనే వాక్యభాగములను ప్రక్కకు పెట్టు బోధకులతో క్రైస్తవులు జాగ్రత్తగా ఉండవలెను. అనేక క్రైస్తవులు తొట్రిల్లిరి మరియు దానియేలు డెబ్బదివారాలు, జెకర్యా రాత్రిస్వప్నములు మరియు ప్రకటన గ్రంథము యొక్క అలంకార భాషల యొక్క బండపైపడి నలిగిరి.

## ముగింపు

2 పేతురు పత్రికలోని చివరి అధ్యాయము ప్రభువు యొక్క రెండవ రాకడ గూర్చి క్రొత్త నిబంధన యొక్క ఒక గొప్ప స్పష్టమైన వివరణను కలిగియుంది. ఆలస్యమైన ప్రభువు రాకడ అది ఎంతకాలమైనప్పటికి దానిని సంభాళించగలిగేటట్టు క్రైస్తవులకు సహాయము చేసిన వాక్యభాగములో పేతురు క్రీస్తురాకడ గూర్చిన వారి నిరీక్షణను సజీవముగా ఉంచెను. ఆయన ఆకస్మిక రాకడను గూర్చిన వారి నిరీక్షణను విడిచిపెట్టుటకు పేతురు సలహా ఇవ్వలేదు. ప్రభువు యొక్క రాకడ ఆశించుటకు ఒకే మార్గము, అది త్వరలో అన్నట్టు ఆశించడం. ఆయనను త్వరగా ఆశించటం అనగా ప్రభువు తన్నుతాను మనుష్యుల కాలచక్రములో ఉంచుకొనినట్లు అధికారముతో అడుగుట వంటిది కాదు. ప్రభువు మరల వచ్చును అనునది క్రైస్తవుల విశ్వాసము.